మక్క సాగుకే మొగ్గు..

- యాసంగిలో పెరగనున్న మొక్కజొన్న పంట విస్తీర్ణం
- మంచి ధర, దిగుబడి వస్తుందంటున్న జిల్లా రైతులు
- తీరనున్న పశుగ్రాసం కొరత


మామడ: సిద్దులకుంటలో సాగవుతున్న మొక్కజొన్న పంట

మామడ: జిల్లాలోని రైతులు యాసంగిలో మొక్క జొన్న పంట సాగుకే మొగ్గు చూపుతున్నారు. తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు రావడం, ప్రభుత్వం మద్దతు ధర అందించి కొనుగోలు చేస్తుండటంతో సాగు విస్తీర్ణం పెరుగుతోంది. వానాకాలంలో పసుపు, కందిలో అంతరపంటగా.. యాసంగిలో పూర్తిస్థాయిలో మొక్కజొన్న పంటను సాగు చేస్తారు. జిల్లాలో ఖరీఫ్‌లో 24 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని.. యాసంగిలో 83 వేల ఎకరాలు సాగు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్ తెలిపారు.

తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులు..
సాధారణంగా మొక్కజొన్న పంట సాగుకు ఎకరాకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు వ్యయం అవుతుంది. 30 నుంచి 35 క్వింటాళ్ల వరకు దిగుబడులు చేతికొస్తాయి. గతేడాది ప్రభుత్వం క్వింటాల్‌కు మద్దతు ధర ప్రకటించి.. పీఏసీఎస్ ఆధ్వర్యంలో పంట కొనుగోళ్లు చేపట్టింది. అధిక వర్షాల కారణంగా ఈసారి వర్షాకాలంలో మొక్కజొన్న సాగు తగ్గడంతో మార్కెట్‌లో మక్కలకు డిమాండ్ పెరిగింది. దీంతో సాధారణంగానే యాసంగిలో మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం పెరుగుతుంది. వానాకాలంలో సోయాబీన్ సాగు చేసిన రైతులు యాసంగిలో మొక్కజొన్న సాగు చేస్తున్నారు.

ఏటా సాగు చేస్తున్నా



నేను ఏటా యాసంగిలో అయిదెకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నా. వానాకాలంలో కంటే యాసంగిలో ఎక్కువ దిగుబడి వస్తుంది. మొక్కజొన్న పంటను కత్తెర పురుగు ఆశిస్తుండటంతో రసాయనాలు వాడుతున్నాం. ఖర్చులు పోను మాకు గిట్టుబాటు అవుతోంది.
– మధుసూదన్‌రెడ్డి, రైతు, సిద్దులకుంట

మొక్కజొన్న విస్తీర్ణం పెరుగుతుంది



వానాకాలంతో పోలిస్తే యాసంగిలో మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం పెరుగుతోంది. అనుకూల వాతావరణం ఉంటే మొక్కజొన్న పంట లాభదాయకమే. కత్తెర పురుగు నివారణకు జాగ్రత్తలు తీసుకుంటే మంచి ఆదాయం వస్తుంది.
– నాగరాజు, వ్యవసాయాధికారి, మామడ

పశువులకు మేతగా, వంట చెరుకుగా..
పంట చేతికొచ్చిన తర్వాత దాని చొప్ప పశువులకు గ్రాసంగా, వంట చెరుకుగా ఉపయోగపడుతోంది.సాగుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.

కత్తెర పురుగుతో నష్టం..
మరోవైపు మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు ఆశిస్తుండటంతో దిగుబడులు తగ్గుతున్నాయి. ఈ పురుగు బెడదను ప్రారంభంలోనే గుర్తించి వ్యవసాయాధికారుల సూచనల మేరకు పురుగు మందులు పిచికారీ చేయకుంటే దిగుబడులు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోతారు. దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం పెరుగుతుంది.

బీజేపీ, కాంగ్రెస్‌లను నమ్మితే ఆగమే

- మళ్లీ ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి


నిర్మల్‌టౌన్: మంజులాపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మితే మన బతుకులు ఆగమై అభివృద్ధి కుంటుపడుతుందని నిర్మల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మంజులాపూర్, వెంకటాపూర్, శాంతినగర్, ఈద్గామ్, గాజుల్‌పేట్ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు షో, ఇంటింటికీ మంత్రి వెళ్లి ఓటర్లకు బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలను వివరించారు. తనను మరోసారి మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భరోసానిచ్చారు. నిర్మల్‌లో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని.. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కష్టాలను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో దేశంలో నిత్యావసర సరుకులు, ఇంధన ధరలు మండిపోతున్నాయన్నారు. అనంతరం పార్టీలో చేరిన పలువురికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సత్యనారాయణగౌడ్, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ చైర్మన్ అప్పాల గణేశ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక రమణ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు రాము, చేనిగారపు నరేశ్, అయిండ్ల పోశెట్టి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు అండగా నిలవండి
నిర్మల్‌రూరల్: పేదలకు సంక్షేమ పథకాలు అందించే బీఆర్‌ఎస్‌కు అండగా నిలబడాలని ఆ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సత్యనారాయణగౌడ్ అన్నారు. మండలంలోని కొండాపూర్, రత్నాపూర్‌కాండ్లీ గ్రామాల్లో ఇంద్రకరణ్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, సర్పంచులు గంగాధర్, లావణ్య, దేవేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు పింఛన్ ఇస్తుంది తెలంగాణే..
లక్ష్మణచాంద: దేశంలో బీడీ కార్మికులకు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మారం గ్రామంలో పీచర, ధర్మారం, మునిపెల్లి, మల్లాపూర్, మాచాపూర్ గ్రామాల బీడీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో వచ్చిన తర్వాత పెన్షన్ రాని కార్మికులకు కూడా పెన్షన్ అందిస్తామని.. ఐకే రెడ్డికి మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్, మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, గంగారాం, నారాయణ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..
లక్ష్మణచాంద మండల కేంద్రంలో జెడ్పీటీసీ రాజేశ్వర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, జహీరొద్దీన్, సీరాజ్, బిట్లింగ్ నారాయణ, భూమన్న, రజనీకాంత్ ఉన్నారు.

'ఇంద్రన్న వెంటే మేమంతా'
సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు ఇంద్రన్న వెంటే మేమంతా అని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఇంద్రకరణ్‌రెడ్డి నివాసంలో గౌతమ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సంఘ అధ్యక్షుడు కృష్ణకాంత్, రాజశేఖర్, ప్రవీణ్, మురళి, లక్ష్మణ్, నర్సయ్య, ఆనంద్, శ్రావణ్, సాయన్న, రాజేశ్వర్, కిరణ్, నర్సయ్య, మల్లయ్య, సాగర్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు శంకర్, కందగిరి మహేందర్, బర్కుంట గంగారాం, రాజు తదితరులు పాల్గొన్నారు.


నిర్మల్‌రూరల్: కొండాపూర్‌లో నేతల ప్రచారం


లక్ష్మణచాందలో ప్రచారం చేస్తున్న నాయకులు


నర్సాపూర్(జి)లో ప్రచారం చేస్తున్న నాయకులు


సోన్: బీఆర్‌ఎస్‌లో చేరిన న్యూవెల్మల్ గ్రామస్తులు

క్లుప్తంగా

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి


రికార్డులను పరిశీలిస్తున్న అధికారి లక్ష్మణ్

కుంటాల: విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించాలని ఎఫ్ఎల్ఎన్ అధికారి లక్ష్మణ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఓల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. తెలుగు భాషా బోధన, గణితంలో చతుర్విద ప్రక్రియలో విద్యార్థుల సామర్థ్యం తెలుసుకున్నారు. మోడల్ తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట హెచ్ఎం శ్రావణ్‌కుమార్, సీఆర్పీ రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు కుంటాల సర్వసభ్య సమావేశం

కుంటాల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు కుంటాల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అప్కగజ్జారాం యాదవ్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, సంబంధితశాఖ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో తులసి పూజలు

భైంసాటౌన్: దేవుత్తని ఏకాదశిని పురస్కరించుకుని పట్టణంలో శుక్రవారం పలువురు తమ ఇళ్లలో తులసి పూజలు నిర్వహించారు. ఏటా కార్తీకమాసంలో మహావిష్ణువు యోగ నిద్ర నుంచి మేల్కొంటాడని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో మహా విష్ణువుతోపాటు లక్ష్మీదేవి అనుగ్రహం కోసం పూజలు చేస్తుంటారు. ఈ సందర్భంగా తమ ఇళ్లలో తులసీకోటలను అలంకరించి పూజలు చేశారు.

ఆలయాల్లో కార్తీకశోభ


ఖానాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

ఖానాపూర్: కార్తీకమాసం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తులసందడి నెలకొంది. శుక్రవారం తెల్లవారుజామున నుంచి రాత్రి వరకు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

కొనసాగుతున్న హరినామ సప్తాహం

తానూరు: కార్తీకమాసం పురస్కరించుకుని మండలంలోని ఎల్వి గ్రామంలో మహాదేవుడి ఆలయంలో చేపట్టిన అఖండ హరినామ సప్తాహం శుక్రవారం ఐదోరోజుకు చేరుకుంది. ఉదయం జ్ఞానేశ్వరి పారాయణం, మధ్యాహ్నం గాత భజన, రాత్రి కీర్తన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కీర్తనలకు ఆయా గ్రామాల నుంచి తరలివస్తుండగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారు.

'బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎంలను ఓడించాలి'


ఎర్వచింతల్‌లో మాట్లాడుతున్న నందిరామయ్య

ఖానాపూర్: బీఆర్‌ఎస్‌తోపాటు మతోన్మాద బీజేపీ, ఎంఐఎం పార్టీలను ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఎర్వచింతల్, కొలాంగూడ, బీర్నంది గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వజ్రాయుధం వంటి ఓటుతో నియంతృత్వ పార్టీలకు బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. ఎన్నికల హామీలను అమలు చేయడంతో సీఎం కేసీఆర్ విఫలం అయ్యారని పేర్కొన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజన్న, గోరెబాయ్, ఎల్లయ్య, సోనెరావు, భీంరావు తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో ఆర్టీసీ సేవలపై అవగాహన


రత్నాపూర్‌కాండ్లీలో మాట్లాడుతున్న సిబ్బంది

ముధోల్: మండలకేంద్రంలోని బస్టాండ్‌లో శుక్రవారం రోడ్డు భద్రత నిబంధనలపై ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బంది అవగాహన కల్పించారు. బస్సుల వివరాలను తెలిపే గమ్యం యాప్‌ను ఉపయోగించే తీరు, ఆర్టీసీ రాయితీపై అందించే సేవలను వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని.. ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని కోరారు. డయాలసిస్ రోగులు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది కేకే రెడ్డి, వీబీవో భూమేశ్ తదితరులున్నారు.

నిర్మల్‌రూరల్: మండలంలోని రత్నాపూర్‌కాండ్లీ గ్రామంలో శుక్రవారం ఆర్టీసీ అందించే సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేజ్ ఆఫీసర్ గంగన్న మాట్లాడారు. ఆర్టీసీ ఇస్తున్న రాయితీలు, శుభకార్యాలు, విహారయాత్రలు, పుణ్యక్షేత్ర దర్శనాల కోసం వెళ్లేవారికి అద్దె ప్రాతిపదికన బస్సులను ఇస్తామన్నారు. శబరిమల వెళ్లే భక్తులకు ఏర్పాట్లు చేస్తామన్నారు. గ్రామంలో 40 మంది విద్యార్థులకు రాయితీ బస్‌పాసులు అందించామని పేర్కొన్నారు. శ్రీనివాస్‌గౌడ్, వీడీసీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'సుస్థిర పాలన కోసం బీజేపీని గెలిపించాలి'

కుభీర్: సుస్థిర పాలన కోసం బీజేపీని గెలిపించాలని బీజేవైఎం నాయకురాలు భార్గవి కల్యాణి మండల కేంద్రంలోని ఆ ఆపార్టీ నాయకులతో కలిసి శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను విస్మరించారని పేర్కొన్నారు. అన్యాయాలను ప్రశ్నిస్తే మతతత్వం అని ముద్ర వేస్తున్నారని వాపోయారు. శివాజీ పోరాట స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. వారి వెంట నాయకులు సంతోష్, డాక్టర్ గణపతి, శేఖర్, పలువురు హిందు వాహిని సభ్యులు ఉన్నారు.

ఆలయంలో భక్తుల ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

నిర్మల్‌చైన్‌గేట్: కార్తీకమాసం పురస్కరించుకుని పట్టణంలోని వెంకటాపూర్ శ్రీ గణపతి లక్ష్మీనరసింహ దత్త సాయిబాబా ఆలయంలో శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. శివార్చన, పంచామృతాలతో అభిషేకం చేసి కార్తీక దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కొరిపెల్లి దేవేందర్‌రెడ్డి–కపిల దంపతులు, నర్సింహరెడ్డి పురోహితులు అనురాగ్‌శర్మ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. రైతుకు నష్టం


ఖానాపూర్‌లో తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న రైతులు

ఖానాపూర్: పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం అకాల వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాలతోపాటు కల్లాల్లో ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుతోపాటు సత్తనపల్లి పీఏసీఎస్‌లో ధాన్యం తడిసింది. అధికారులు తేమతో సంబంధం లేకుండా ధాన్యం కొనాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఆశీర్వదించండి..ఇంట్లో పెద్ద కొడుకులా ఉంటా

- నిర్మల్ బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి


దిలావర్‌పూర్: ప్రజలకు అభివాదం చేస్తున్న ఏలేటి


నిర్మల్‌చైన్‌గేట్: పార్టీలో చేరిన వారితో మహేశ్వర్‌రెడ్డి

దిలావర్‌పూర్: ఆశీర్వదించి నిర్మల్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకులా ఉంటానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. దిలావర్‌పూర్‌లో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తన సొంత గ్రామానికి అన్నీ సమకూర్చుకున్నారని విమర్శించారు. అంతకుముందు డి.ముత్యంరెడ్డి, జెడ్పీటీసీ రమణ, దిలావర్‌పూర్ సర్పంచ్ వీరేశ్‌కుమార్, మండల అధ్యక్షుడు శైలేశ్వర్ ఘనస్వాగతం పలికారు.

సారంగపూర్: మహేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి కవితారెడ్డి అన్నారు. మండలంలోని జామ్ గ్రామంలో ఏలేటి సతీమణి, వారి కూతురు, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు విలాస్, రాజేశ్వర్, రాజలింగం, తిరుమలచారి, నవీన్, అవేందర్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని ఏలేటి మహేశ్వర్ రెడ్డి నివాసంలో శుక్రవారం పలువురు బీజేపీలో చేరారు. నిర్మల్‌రూరల్ మండలం ఎల్లారెడ్డిపేటకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, నిర్మల్‌లోని రాంనగర్ కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్, విశ్వబ్రాహ్మణ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అకోజీ కిషన్, దిలావర్‌పూర్ మండలం కాల్వకు చెందిన బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సాయన్న, గంగారెడ్డి బీజేపీలో చేరారు.

వీడియోసాంగ్ ఆవిష్కరణ
నిర్మల్‌చైన్‌గేట్: మహేశ్వర్‌రెడ్డిపై అభిమానంతో నిర్మల్‌లోని బెస్తవార్‌పేట్‌కు చెందిన ముప్పిడి రాకేశ్.. మహేశన్న బాటరా పేరిట వీడియోసాంగ్ రూపొందించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మహేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా వీడియో సాంగ్‌ను ఆవిష్కరించారు. సాదం అరవింద్, మెడిసెమ్మ రాజు, ఖుంగ, దినేశ్, రాజేశ్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో అడ్వాల రమేశ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ నర్సారెడ్డి, శ్రీనివాస్, రంజిత్, నర్సారెడ్డి, శ్రీకాంత్, రాహుల్ పాల్గొన్నారు.

సోన్: మండల కేంద్రంలో మహేశ్వర్‌రెడ్డికి మద్దతుగా బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ ప్రచారం నిర్వహించారు. రాజేశ్వర్, సంతోష్, శ్రీనివాస్, హైమద్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్


ఖానాపూర్: బావాపూర్‌లో మాట్లాడుతున్న జాన్సన్

ఖానాపూర్: ఎమ్మెల్యేగా ఖానాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి భుక్య జాన్సన్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని దాసునాయక్‌తండా, బావాపూర్(ఆర్), రాజురా, చందునాయక్ తండా, సింగాపూర్, ఎక్బాల్‌పూర్, తర్లపాడ్, పాతతర్లపాడ్, సత్తనపల్లి, సేవానాయక్ తండా, రాంరెడ్డి పల్లె, బీర్నంది, రంగపేట గ్రామాల్లో ప్రచారం చేశారు. ఖానాపూర్ మండలంలోని పాతఎల్లాపూర్, గోసంపల్లె, గోడలపంపు, దిలావార్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తిరుపతిగౌడ్, సంతోశ్‌గౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

పెంబి: మండలంలోని పుల్గంపాండ్రి గ్రామంలో బీజేపీ నాయకులు శుక్రవారం ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు పైడిపెల్లి రవీందర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నరేందర్‌రెడ్డి, సర్పంచ్ తా నాజీ, గోవింద్, సరోజ, కాశీరాం ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని తిమ్మాపూర్, ఖానాపూర్ మున్నూరుకాపు సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ దండె విఠల్‌తోపాటు బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను శుక్రవారం సన్మానించారు. ఆయా సంఘ భవనాల్లో జరిగిన సమావేశాల్లో నాయకులు మాట్లాడారు. బీఆర్‌ఎస్‌ను గెలిపించాలన్నారు.

జన్నారం: లంబాడా తండాలు ఏకమై జాన్సన్ నాయక్‌కు మద్దతు తెలపాలని ఉట్నూర్ జెడ్పీటీసీ చారులత రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రూప్‌నాయక్ తండాలో ప్రచారం నిర్వహించారు. పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని దుర్గాపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ ప్రచారం చేశారు. కల్యాణలక్ష్మి, రైతుబంధు, డబుల్ బెడ్‌రూం పథకాలను వివరించారు.

రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కే ఓటేయండి


మామడలో మాట్లాడుతున్న శ్రీహరిరావు, పక్కన సీనియర్ నేత హనుమంతరావు

మామడ: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు ఓటేయాలని ఆ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రజలను కోరారు. శుక్రవారం రాత్రి మామడలో కాంగ్రెస్ అభ్యర్థి కుచాడి శ్రీహరిరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాపయ్య, వికాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: శ్రీహరిరావును నిర్మల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం నిర్మల్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు కూతురు, న్యాయవాది మాధురి స్థానిక నాయకులతో కలిసి పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ, సిద్దాపూర్, గాయత్రిపురం, ఆస్రా కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలిసిన ఉద్యమనేత శ్రీహరిరావును గెలిపించాలని ఓటర్లను కోరారు. నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..
లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని పలు కాలనీల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అట్ల రవీందర్‌రెడ్డి, అట్ల చిన్నరాంరెడ్డి, ఈటెల శ్రీనివాస్, నాగేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర ఎమ్మెల్యే ప్రచారం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తుషార్

కుభీర్: దేశం కోసం, ధర్మం కోసం బీజేపీని గెలిపించాలని మహారాష్ట్రలోని ముఖేడ్ బీజేపీ ఎమ్మెల్యే తుషార్ రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని సాయినగర్‌తండాలో ముధోల్ బీజేపీ అభ్యర్థి రామారావ్‌పటేల్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అంతకుముందు భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ శంకర్, జాదవ్ సునీత, నాయకులు వెంకట్రావ్, గోపిచంద్, కమలేశ్, అజయ్, బాలాజీ తదితరులున్నారు.